# మనసుకు ప్రశాంతత చేకూరి శరీరముకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మే25: ప్రతిరోజు తాను పనిచేసే కార్యాలయంలో అధికారులు ఆకస్మిక పర్యటనలకు వెంట వెళ్లి విధి నిర్వహణలోబాధ్యతగ పనిచేసి ఇంటి సభ్యుల పట్ల కూడా సమయం కేటాయించలేక సతమతమవుతున్న ఉద్యోగులకు సరదాగా ఇటువంటి క్రీడలు నిర్వహించడం మనసుకు ప్రశాంతత చేకూరి శరీరంకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తోందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

ఆదివారం నాడు కిన్నెరసాని లోని మోడల్ క్రీడా పాఠశాల మైదానములో ఐటీడీఏ భద్రాచలం అధికారులు సిబ్బంది ఏ టి డి ఓ ల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆటవిడుపుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఆయన పాల్గొన్నారు. ఐటిడిఏ అధికారులు సిబ్బంది స్పోర్ట్స్ ఆఫీసర్ సమక్షంలో ఐటిడిఏ పిఓ టాస్ వేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయాలలో పనిచేసే అధికారులతో పాటు తన సిబ్బంది ప్రతిరోజు కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రముఖులకు గిరిజన ప్రజలకు వారికి కావలసిన పనులు చేసి పెట్టి విధినిర్వణంలో అలసి సొలసి ఉన్న ఉద్యోగస్తులకు ఇటువంటి క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని ఇస్తాయని, అంతేగాక శారీరకంగా మానసిక ఒత్తిడి నుండి దూరంగా ఉండడానికి ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ఉద్యోగస్తులు శారీరక, మానసిక ఒత్తిడి నుండి బయటపడడానికి అప్పుడప్పుడు ఇటువంటి క్రీడలు నిర్వహించడం వలన మేధాశక్తి పెరిగి విధినిర్వహణలో తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు.

ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి దాదాపు 11 నెలల కాలంలోనే గిరిజన కుటుంబాల అభివృద్ధి పట్ల ఎంతో కృషి చేస్తున్నారని, గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నో రకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడ్డారని, అందుకు నిదర్శనం ఈ సంవత్సరం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల ఫలితాలె ఇందుకు నిదర్శనమని అలాగే అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రాచుర్యంలోకి తేవడానికి ఐటీడీఏ భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో పాటు అలాగే ఆర్గానిక్ ఫుడ్ కూడా అందుబాటులో తీసుకువచ్చిన ఘనత ప్రాజెక్టు అధికారికి దక్కుతుందని, గిరిజనులకు సేవలు చేస్తున్న ఉద్యోగాలలో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపాలని నూతన వరవడిని తీసుకురావడం ఉద్యోగుల నైపుణ్యాలను వెలికితీయడానికి మంచి టోర్నమెంట్స్ ఏర్పాటు చేసినందుకు ఉద్యోగస్తులు ఆయనకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

ఏటీడీవోల జోన్లుగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో హోరా హోరీగా జరిగిన ఈ టోర్నమెంట్ లో భద్రాచలం ఏ టి డి ఓ టీం పై భద్రాచలం ఐటీడీఏ పీవో క్రికెట్ టీం కప్పును సొంతం చేసుకుంది, టీం రన్నర్ గా ఏ టి డి ఓ భద్రాచలం టీం నిలిచింది. ఈ క్రికెట్ టోర్నమెంట్ కు ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు నేతృత్వంలో నిర్వహించడం జరిగిందని, ఈ టోర్నమెంట్ కు అంపైర్లుగా రామారావు,వెంకటేశ్వర్లు వ్యవహరించారని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా, రన్నర్ గా నిలిచిన బృందం తో పాటు క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట్ నారాయణ, నాగేశ్వరరావు, డిప్యూటీ వార్డెన్ శంకర్, ఎం. బాలు, పి. వెంకటేశ్వర్లు, హరికృష్ణ, వార్డెన్ కబీర్, తదితరులు పాల్గొన్నారు.

## నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో ఉర్దూలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థికి సన్మానం



వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: మైనార్టీ కి చెందిన ఓ విద్యార్థి ఉర్దూలో అధిక మార్కులు సాధించినందుకు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కిషన్ దాస్ పేటకు చెందిన మహమ్మద్ ధర్వేష్ కుమారుడు మహమ్మద్ సాజిద్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల మానకొండూర్ లో అభ్యసిస్తుండు. ఉర్దూ సబ్జెక్టులో అధిక మార్కులు సాధించినందుకు సర్టిఫికెట్లు, మెమొంటోను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శాలువ కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ కి చెందిన పిల్లలు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని సూచించారు. వారి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షాదుల్, మహమ్మద్ అజ్జు, గౌస్, ఖాజా, అబ్దుల్ మియా, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.



## పిలుస్తున్నాయ్.. సర్కారు కళాశాలలు

భువనగిరి పట్టణం: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏటేటా తగ్గుతున్న ప్రవేశాలు పెంచేందుకు ఇంటర్ విద్యాశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో కార్యాచరణ అమలు పరుస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ కళాశాలల్లోని సదుపాయాలను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. సాధారణ కోర్సులతో పాటు వృత్తివిద్యా కోర్సులపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతం జూనియర్ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతుంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. కళాశాలలు ప్రారంభమయ్యే నాటికి ప్రవేశాలను పెంచే విధంగా విద్యార్థుల, తల్లిదండ్రుల దృష్టిని ప్రభుత్వ కళాశాలలవైపు ఆకర్షించే విధంగా క్షేత్రస్థాయిలో కార్యాచరణ కొనసాగిస్తున్నారు.

**విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు:** ఉచితంగా పాఠ్య పుస్తకాలు, రూ.8 వేల ఉపకార వేతనం వర్చువల్, డిజిటల్ విధానంలో నాణ్యమైన విద్యా బోధన

ఎన్ఎస్ఎస్ ద్వార సామాజిక సేవ

ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహంలో ఆశ్రయం కల్పిస్తారు.

**ఇలా చేస్తున్నారు..**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నూతన విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పెంచేందుకు అధ్యాపకులు ఆవాస ప్రాంతాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల వివరాలు సేకరించి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల సహకారంతో.. ప్రభుత్వ కళాశాలల్లో చేరే విధంగా ప్రయత్నిస్తున్నారు.

# కరాటేలో వరల్డ్ రికార్డ్ సాధించిన అక్కాచెల్లెళ్లు!

## ఆరవ సారి రికార్డ్ సాధించిన జి. అమృతా రెడ్డి, జి.గణ సంతోషిని రెడ్డి.



వాయిస్ టుడే న్యూస్, మే 25 మేడిపల్లి : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గత 11 ఏళ్లుగా వరుసగా ప్రతి బేసి ఏడాదికి కరాటేలో ప్రత్యేకమైన వరల్డ్ రికార్డ్ సృష్టిస్తున్న అక్కాచెల్లెళ్లు ఈ ఏడాది కూడా మరో చరిత్రను సృష్టించారు.ఈ వరల్డ్ రికార్డ్ ని జి.వి.ఆర్. కరాటే అకాడమీ, నారాయణగూడ వేదికగా ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రదర్శించారు.డిగ్రీ చదువుతున్న జి.అమృతరెడ్డి, జి.ఘణ సంతోషినీరెడ్డి అక్కాచెల్లెళ్లు.కేవలం 9:36 నిమిషాల్లో 121 ఆత్మరక్షణ మెలుకువలను 11 విభాగాల్లో ప్రదర్శించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్,లింకా బుక్ ఆఫ్ రికార్డ్స్ లలో స్థానం సంపాదించారు.గమనించదగ్గ విషయం ఏమిటంటే,అసలైన లక్ష్యం 11 నిమిషాలు కాగా, వారు దాన్ని కేవలం 9:36 నిమిషాల్లోనే పూర్తి చేసి అద్వితీయ ప్రతిభను నిరూపించారు.ఈ అక్కాచెల్లెళ్లు గతంలోనూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరుసగా 2015 నుండి నేటి వరకు వరకు ప్రతి బేసి ఏడాది ఒక కొత్త రికార్డు చేస్తూ వచ్చారు. 2025తో కలిపి ఇది 6వ ప్రపంచ రికార్డు,అదే ఈ ఘనతకు ప్రత్యేకతను ఇస్తోంది.ఈ సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి బింగి నరేందర్ గౌడ్ రికార్డును,లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి లయన్స్ విజయలక్ష్మి ధృవీకరించి వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ముఖ్య అతిథులుగా హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత, సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత యాదవ్, మోండా మార్కెట్ కార్పొరేటర్ పొతం దీపిక,సమాచార హక్కు మాజీ కమిషనర్ ఖలీల్ ఉద్దీన్, వివేక్ హాస్పిటల్ ఎం.డి. డాక్టర్ కృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని అక్కా చెల్లెల్లకు అభినందనలు తెలిపారు.జివిఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఇలా ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు వరుసగా ఆరు సార్లు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వరల్డ్ రికార్డులు చేయడం అసాధారణమైన విషయం అని అన్నారు.ఈ విజయాన్ని గౌరవిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, మాస్టర్లు విద్యార్థులు ఘనంగా సంబరాలు నిర్వహించారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలి

### – మండల విద్యాధికారి కృష్ణహరి

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: గత ఐదు రోజులుగా ZPHS ఎల్లారెడ్డిపేట పాఠశాలలో జరుగుతున్న మండల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమ ముగింపు సమావేశానికి ప్రత్యేక అతిథిగా హాజరైన మండల విద్యాధికారి మాట్లాడుతూ... ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం ద్వారా పునచ్చరణ చేసుకున్న బోధన సామర్థ్యాలను బోధనా వ్యూహాలను సమర్థవంతంగా రానున్న విద్యా సంవత్సరంలో తరగతి గదిలో అమలుపరుస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, జిల్లాలో ఎల్లారెడ్డిపేట మండలాన్ని విద్యాభివృద్ధిలో ప్రగతిలో ముందు వరుసలో నిలపడానికి ఉపాధ్యాయులందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోహరాచారి, %వీ౯ా% లు ప్రశాంత్ కుమార్, శ్రీకాంత్, పూర్ణచందర్, ప్రవీణ్, సతీష్, చిన్న భూమయ్య,తిరుపతి, రమేష్ మరియు మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎస్ సి స్మశాన వాటికలో వసతుల కల్పనకు కృషి

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్ (వాయిస్ టుడే మే 25): మన్సూరాబాద్ డివిజన్, హయత్ నగర్ ప్రాంత కుంట్లూర్ రోడ్డులో ఉన్న యెస్ సి స్మశాన వాటికలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హయత్ నగర్ యస్ సి గ్రామ పెద్ద మనుషులతో కలిసి పర్యటించి అక్కడ కావాల్సిన వసతులను వారిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ స్మశాన వాటికలో అన్ని రకాల వసతులు స్నానపు గదులు, నీటి సౌకర్యం, మూత్రశాలలు, మెయిన్ గేట్, హైమాస్ట్ లైట్లు, విద్యుత్ దహన శాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న పనుల ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోదండ సూరి, సత్యనారాయణ, లక్ష్మీదాస్, లక్ష్మి నర్సింహా, జంగయ్య, ముత్యాలు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులను విస్మరిస్తే పార్టీలు పతనమే..!

**బోడుప్పల్లో 327వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల.**

**తెలంగాణ అభివృద్ధి,ప్రజల ఆకాంక్షల**

**కోసమే ప్రభుత్వాలు పనిచేయాలి.**

**అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య.**

వాయిస్ టుడే న్యూస్, మే 25 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 327వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ, నిధులు, నియామకాల కోసం సుదీర్ఘంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో వేలాదిమంది ఉద్యమకారులు తమ జీవితాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారు. కానీ కొన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారుల త్యాగాల పునాదులపై నిర్మితమై రాష్ట్రం సాధించాక తెలంగాణ ఆకాంక్షలు,ఆశయాలను పక్కనపెట్టి,ఉద్యమకారులను విస్మరించిన పార్టీ నేడు అంతర్గత కుమ్ములాటలతో,అవినీతి అక్రమాలలో కోరుకుపోయింది.ఇది నేటి చరిత్ర చెబుతున్న నిజం.ఇకనైనా రాజకీయ పార్టీలు తెలంగాణ ఆకాంక్షల కోసం కృషి చేయాలని, తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు, గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య బండారి సాయి,బొల్లం శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెస్టును అధిరోహించనున్న గురుకుల విద్యార్థులు





ఖమ్మం: ఎవరెస్టు చరిత్రలో తమకంటూ స్థానం కల్పించుకునేందుకు ఖమ్మం జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులకు అవకాశం లభించింది. తెలంగాణ బీసీ గురుకుల సంస్థ నిర్వహించిన శారీరక దృఢత్వ పోటీల్లో జిల్లాలోని మహాత్మా జ్యోతిబాపులే గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 మంది విద్యార్థులు ఎంపిక కాగా.. జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం దక్కింది. వైరా మండలం సోమవరం గ్రామానికి చెందిన బొగ్గవరపు భార్గవి ముసలిమడుగు బాలికల పాఠశాలలో, రఘునాథపాలెం మండలం పంగిడికి చెందిన బదావత్ రాంచరణ్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే బీసీ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదివారు. నిరుపేద వ్యవసాయ కుటుంబాలకు చెందిన వీరు ఎవరెస్టును అధిరోహించేందుకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. బీసీ గురుకులాల ఆర్సీఓ రాంబాబు, ముసలిమడగు గురుకుల ప్రిన్సిపల్ రాధిక, రఘునాథపాలెం గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి సంజీవరావు తదితరులు విద్యార్థులను అభినందించారు. రాంచరణ్, భార్గవి హైదరాబాద్ నుంచి విమానంలో ఆదివారం ఉదయం దిల్లీ వెళ్లారు.